ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వార్తలు
సోమవారం 31 మార్చి 2025 | 5





ఆకట్టుకున్న ఉగాది అలంకరణలు

ఉగాదిని పురస్కరించుకుని ప్రముఖ ఆలయాల్లో అలంకరణలు ఆకట్టుకున్నాయి. వాడపల్లి వెంకన్న, అయినవిల్లి సిద్ధివినాయకుడు, అప్పనపల్లి బాలబాలాజీ ఆలయాల్లో పూలతో చేసిన అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉగాది, ఆదివారం సెలవు కావడంతో ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.


ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటున్న మంత్రి సుభాష్


అప్పనపల్లి బాలబాలాజీ ఆలయంలో..


వాడపల్లి వెంకన్న ఆలయంలో పుష్పాలంకరణతో మండపం


అయినవిల్లి శ్రీసిద్ధివినాయక ఆలయంలో పూలు, పండ్లతో ప్రత్యేక అలంకరణ

మెగా ప్రాజెక్టులు.. పడక!


చూసే వారు లేక : ఆదుర్రులో పూర్తయిన తరువాత నిరుపయోగంగా వదిలేసిన పర్యాటక భవనం

ఎవరికి పట్టింది : ముక్కలవుతున్న చెక్క వంతెన

పర్యాటకులను మంత్రముగ్ధులను చేసే లక్ష్యంతో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పర్యాటక భవనాలు వినియోగంలోకి రాకుండానే శిథిలావస్థకు చేరుతున్నాయి. సర్వాంగ సుందరంగా నిర్మాణాలు పూర్తి చేసిన భవనా లను పర్యాటకుల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకురావడంలో పర్యాటకశాఖ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. నిర్మాణ సమయా ల్లోనే నిధులు కాజేస్తూ ఆ తర్వాత భవన సముదాయాలను గాలికి వదిలేస్తున్నారు.. సుమారు పదేళ్ల కిందట కేంద్ర పర్యాటక మంత్రిగా ఉన్న చిరంజీవి సుమారు రూ.27 కోట్ల వ్యయంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన పనులు ఎక్కడికక్కడ అటకె క్కాయి.. చాలా భవనాలు ప్రారంభించకుండానే శిథిలమై దీనంగా చూస్తున్నాయి.. ప్రస్తుత ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ మెగా పర్యాటక ప్రాజెక్టులపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

పర్యాటక శాఖ తీవ్ర నిర్లక్ష్యం

- చిరంజీవి ప్రాజెక్టులపై చిన్నచూపు
- పదేళ్ల కిందట పర్యాటక పనులు
- నాడు కేంద్ర మంత్రిగా శంకుస్థాపన
- ఉమ్మడి జిల్లాలో సాగని నిర్మాణాలు
- రూ.25 కోట్లతో ఆరంభం
- కోనసీమలో అయితే దారుణం
- కాకినాడలో అటకెక్కిన నిర్మాణం
- తూర్పున పునాది దాటని వైనం

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

మెగా ప్రాజెక్టులు పడకేశాయి.. ఒక్కచోట కూడా పరిస్థితి సంతృప్తికరంగా లేదు.. కాకినాడ జిల్లాలో జిల్లాలో స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది..కోనసీమ జిల్లాలో భవన నిర్మా ణాలు పూర్తయినా పర్యాటక అధికారుల నిర్లక్ష్యం కారణంగా శిథిలావస్థకు చేరుతున్నాయి. ఇక తూర్పు గోదావరి జిల్లా కడియపులంకలో చేపట్టిన ఎకో టూరిజం ప్రాజెక్టు పునాది దశను దాటలేదు. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెగా ప్రాజెక్టులు పడకేశాయి.కాకినాడ జిల్లాలో స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ కలగానే మారింది. శంకుస్థాపన చేసి పదేళ్లు పూర్తయినా ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోక వెక్కిరిస్తోంది. 2015లో కేంద్ర ప్రభుత్వం ఇక్కడ సంస్థ ఏర్పాటుకు రూ.12 కోట్లు నిధులివ్వడానికి ముందుకు వచ్చింది. అప్పటి నుంచి ఇప్పటివరకు భవన నిర్మాణ పనులు సా..గుతూనే ఉన్నాయి. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్రవిభజన సమ యంలో కేంద్ర ప్రభుత్వం హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్స్టిట్యూట్ మంజూరు చేసింది. అప్పట్లో కేంద్ర పర్యాటకశాఖ మంత్రిగా ఉన్న చిరంజీవి దీన్ని జిల్లాకు కేటాయించారు. కేంద్రం నుంచి రూ.12 కోట్లు నిధులు మంజూరయ్యాయి. 2015 ఏప్రిల్‌లో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ఉప్పాడ కొత్తపల్లిలో హైస్కూలుకు చెందిన 16 ఎకరాల స్థలం కేటాయించారు.కొందరు భూమి కేటాయింపుపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కోర్టును ఆశ్రయించడంతో మూడు ఎకరాలు కేటాయించేలా న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసి వివాదానికి ముగింపు పలికింది.ఇది జరిగి దాదాపు ఐదేళ్లపైనే దాటిపోయింది.అయినా ఇప్పటికీ నిర్మాణానికి నోచుకోకుండా వెక్కిరిస్తోంది. కాకినాడతో పాటే తిరుపతిలో కేంద్రం నిధులతో రాష్ట్రపర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించిన హోటల్ మేనేజ్‌మెంట్ విద్యాసంస్థ అద్భు తంగా రాణిస్తోంది.ఇక్కడ మాత్రం ఇంకా ఆరంభం కాకుండా అలాగే ఉంది. సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నెలల ముందు రాష్ట్ర పర్యాటక అభి వృద్ధి సంస్థ కళ్లు తెరిచి దీన్ని పూర్తి చేయడానికి రూ.6.74 కోట్లతో టెండర్లు పిలిచింది.ఒక కాంట్రాక్టర్ పనులు ఆరంభించినా తర్వాత బిల్లులు ఆగిపోవడంతో భవనాల పనులు మధ్యలో వదిలేశారు. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి సీఎం చంద్రబాబు,ప్రస్తుత పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నిర్మాణాలపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.దీనిపై పర్యాటక శాఖ డీఈని వివరణ కోరగా భవనానికి కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందన్నారు. హాస్టల్ భవనాల పనులు త్వరలో ఆరంభిస్తామన్నారు.


ఇంతేనా : ఉప్పాడ కొత్తపల్లిలో అసంపూర్తిగా వదిలేసిన హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల భవనం

గౌతమి గోదావరి తీరాన నిర్మించిన భవనాలు శిథిలమవుతున్నాయి. కోటిపల్లి రేవు చెంతనే అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి చిరంజీవి కోటిపల్లి రేవులో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ భవన నిర్మాణాలకు అప్పటి మంత్రి యనమల రామకృష్ణుడు 2019 జనవరి 7న ప్రారంభించారు. కోటిపల్లి రేవులో రూ.2.14 కోట్లతో నిర్మించిన రెండు ప్రత్యేక భవనాలు ప్రారంభించి ఆరేళ్లు కావొస్తున్నా వినియోగంలోకి రాలేదు. పర్యాటకంగా అభివృద్ధి చెందితే కోటిపల్లి రేవు తీరప్రాంతం ఎంతో అభివృద్ధి చెందేది. రేవు చెంతనే కోటిఫలీశ్వరస్వామి ఆలయం, దగ్గరలో ద్రాక్షారామ భీమేశ్వరస్వామి ఆలయాలు ఉండడం, రేవులో నిత్యం వందల మంది ప్రయాణించడంతో ఎప్పుడూ ఈ ప్రాంతం కళకళలాడుతూ ఉంటుంది. కోట్లు వెచ్చించి ఖర్చు పెట్టి నిర్మించిన భవనాలు ఉపయోగించకపోవడంతో చెట్లు, తుప్పలు, పిచ్చిమొక్కలు పెరిగి నిరుప యోగంగా మారాయి.

ఆరేళ్లకే.. నిండు నూరేళ్లు!


అందంగా కట్టారు.. వదిలేశారు : కోటిపల్లి రేవులో నిరుపయోగంగా వదిలేసిన పర్యాటక భవనం

అందంగా కట్టారు.. శిథిలస్థితికి చేర్చారు!

(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

పర్యాటక శాఖ నిర్లక్ష్యం కారణంగా పలు ప్రా జెక్టులు ముందడుగు పడడంలేదు. నిధులున్నా నీరసంగా నడుస్తున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని మామిడికుదురు మండలం ఆదుర్రు బౌద్ధస్థూపం సమీపంలో నిరుపయోగంగా వదిలేసిన భవనాలు పర్యాటక శాఖ అధికారుల పనితీరుకు అద్దంపడుతున్నాయి.వైనతేయ నదీ తీరాన ఆదుర్రు బౌద్ధ స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే సంకల్పంతో తొమ్మిదేళ్ల కిందట రూ.6 కోట్లతో పర్యాటకుల విడిది భవనాలను నిర్మించారు. మడ అడవుల చెంతన ఓ వైపు గోదావరి మరో వైపు ఆదుర్రు బౌద్ధ స్థూపాలు ఉన్న ప్రాంతంలో వీటిని పర్యాటకశాఖ నిర్మించింది. పాశర్లపూడి నుంచి ఆదుర్రు బౌద్ధ స్థూపానికి నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటుంది. పాశర్లపూడి వైపు వైనతేయ వంతెన కింద మరో భవనాన్ని నిర్మించారు.ఇక్కడి నుంచి ఆదుర్రుకు వైనతేయ నదిలో నాలుగు కిలోమీటర్ల మేర ప్రయాణించేందుకు రూ.కోటి పైబడిన వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఒక బోటు కొనుగోలు చేశారు. పాశర్లపూడి వైపు ఉన్న పర్యాటక భవనాన్ని ప్రైవేటు వ్యక్తులకు లీజుకిచ్చామని చెబుతున్నా అవి ఉపయోగంలో లేవు. ఆధునిక సౌకర్యాలతో కొనుగోలు చేసిన బోటు ఉపయోగంలో లేదు. ఆదుర్రులో గోదావరి నది చెంత నుంచి పర్యాటక భవనాలకు చేరుకునేందుకు వీలుగా అందంగా చెక్కలతో నిర్మించిన వంతెన ఇప్పుడు శిథిలస్థితికి చేరింది. ఆ భవనాల్లో తుప్పలు, చెట్లు పెరిగిపోయాయి. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన భవనాలను గాలికొదిలేయడంపట్ల పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనాలు గాలికొదిలేసిన పర్యాటక అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు సెలవు

అమలాపురం టౌన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఈనెల 31న సోమవారం రంజాన్ పండుగకు ప్రభుత్వం సెలవు దినం ప్రకటించడంతో జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాలు నిర్వహించడం లేదని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

డ్రోన్ టెక్నాలజీతో విప్లవాత్మక మార్పులు

కలెక్టర్ మహేష్‌కుమార్


సర్టిఫికెట్ అందజేస్తున్న కలెక్టర్

అమలాపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఆధునికయుగంలో డ్రోన్‌టెక్నాలజీ అత్యంత కీలకమైన సాధనంగా మారిందని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. డ్రోన్లను ఉపయోగించడం ద్వారా అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకురావచ్చునన్నారు. కలెక్టరేట్‌లో విలేజ్ సర్వేయర్లకు డ్రోన్ ఆపరేషన్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ అనంతరం విలేజ్ సర్వేయర్లకు సర్టిఫికెట్లతోపాటు లైసెన్సులను కలెక్టర్ అందజేశారు. డ్రోన్ టెక్నాలజీని అందిపుచ్చుకుని అనేక పనులను సులభతరం చేసేందుకు శిక్షణ పొందిన డ్రోన్ ఆపరేటర్లను తయారు చేయాలనే లక్ష్యంతో జిల్లాలో మొదటిగా 32మంది విలేజ్ సర్వేయర్లకు ఐదురోజులపాటు శిక్షణ ఇప్పించామన్నారు. వీరంతా జిల్లాలోని భూముల సర్వే, ఆక్రమణలకు గురైన భూములు, అక్రమ ఇసుక తవ్వకాలు, వరదల సమయంలో పర్యవేక్షణ, ఆహారం అందించడం తదితర కార్యక్రమాల నిర్వహణలో వీరి సేవలు వినియోగించుకుంటామన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మేన్యుఫ్యాక్చరింగ్ వారితో డ్వాక్రామహిళలు, వ్యవసాయ నేపథ్యం ఉన్న విద్యార్థులు, విలేజ్ సర్వేయర్లతో కలిపి 120మందికి డ్రోన్ ఆపరేషన్‌పై కలెక్టరేట్‌లో శిక్షణ ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

ప్రజలందరి జీవితాల్లో ఉగాది కొత్త వెలుగులు నింపాలి

- జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి
- కలెక్టరేట్‌లో ఉగాది వేడుకలు


కలెక్టరేట్‌లో ఉగాది గణపతి పూజ నిర్వహిస్తున్న దృశ్యం



కలెక్టరేట్‌లో సన్మానం పొందిన తెలుగు కవులతో డీఆర్వో రాజకుమారి

అమలాపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): తెలుగువారి తొలి పండుగ ఉగాది అని, శ్రీవిశ్వావసునామ ఉగాది జిల్లా ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని జిల్లా రెవెన్యూ అధికారిణి బీఎల్ఎన్ రాజకుమారి ఆకాంక్షించారు. కలెక్టరేట్‌లో ఆదివారం ఉగాది వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా వైభవంగా నిర్వహించారు. వేదపండితుల పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలతో వేడుకలు జరిపించారు. తొలుత సన్నాయి బృందం ఉగాది మహోత్సవ శుభ మంగళ నాదస్వరం వినిపించి గణపతి పూజతో వేడుకలను ప్రారంభించారు. ఆదిరాజు నారాయణమూర్తి వేద పఠనం జరిపించారు. పాణింగపల్లి సూర్యనారాయణాచార్యులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆరుగురు పండితులతో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా కవి సమ్మేళనం నిర్వహించారు. వేద పండితులు, పంచాంగకర్తలను అధికారులు నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

తెలుగువారి పండుగ ఉగాది: డీఆర్వో

డీఆర్వో రాజకుమారి మాట్లాడుతూ తెలుగువారి పండుగలు ఆచార వ్యవహారాలు, సంస్కృతీ సంప్రదాయాలు, కళలు జాతిని సజీవంగా నిలుపుతాయన్నారు. తెలుగువారి వారసత్వపు పండుగే ఉగాది అన్నారు. చైత్రమాసపు శోభను, వసంతాన్ని మోసుకువచ్చిన శ్రీవిశ్వావసునామ ఉగాది తెలుగువారి లోగిళ్లు సిరి సంపదలతో పచ్చగా ఉండాలని ఆకాంక్షించారు. దేవదాయ ధర్మాదాయశాఖ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ మాట్లాడుతూ చైత్రశుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయం వేళలో బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించారని, అదేరోజున వసంత రుతువు కూడా ప్రారంభమవుతుందని అన్నారు. కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ ఆధ్యాత్మికతను పెంపొందించుకునే పండుగ ఉగాది అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావు(ఐవీ), డీఐపీఆర్వో కె.లక్ష్మీనారాయణ, పశుసంవర్థకశాఖ అధికారి వెంకట్రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.దుర్గారావుదొర, జిల్లా ఖజానా అధికారి రామనాథం, విద్యాశాఖ మౌలిక వసతుల కల్పన డివిజన్ ఇంజనీర్ సుబ్బరాజు, పౌరసరఫరాలశాఖ జిల్లా మేనేజర్ బాలసరస్వతి, కలెక్టరేట్ సిబ్బంది కృష్ణకాంత్, భరత్, వేద పండితులతో పాటు కవులు మాకే బాలార్జున సత్యనారాయణ, నల్లా నరసింహమూర్తి, బీవీవీ సత్యనారాయణ, పి.సత్యనారాయణ, ఆకొండి ధన్వంతరి, జీవీఎస్ సుబ్రహ్మణ్యం, శ్రీకుండలేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కోసర్లపూడి గంగాధర్ ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు.

వక్ఫ్ బిల్లు విషయంలో ముస్లింలు ఆందోళన చెందొద్దు

- ఎంపీ హరీష్‌మాధుర్
- మసీదులో ముస్లింలతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరణ


అమలాపురం ముల్లాముస్తఫా మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎంపీ హరీష్‌మాధుర్..


ఇఫ్తార్ విందులో చిన్నారికి ఖర్జూరం తినిపిస్తూ..

అమలాపురం టౌన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బిల్లు విషయంలో ముస్లింలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ స్పష్టం చేశారు. ముస్లింలకు ఎటువంటి అన్యాయం జరగదని, ఈ విషయమై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లతో మాట్లాడతానని ఆయన భరోసాఇచ్చారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోని వక్ఫ్ బిల్లు చట్టం అవుతుందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రముఖ న్యాయవాది మహ్మద్ ఆజాం అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా సమాధానం చెప్పారు. మైనార్టీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం వేలాది కోట్లు కేటాయించిందని ఎంపీ హరీష్ తెలిపారు. అమలాపురం ముల్లా ముస్తఫా మసీదులో రంజాన్ మాసం చివరిరోజు ఆదివారం ముస్లింలతో కలిసి ఆయన ఇఫ్తార్ విందు స్వీకరించారు. పలువురు రాజకీయ నాయకులూ పాల్గొన్నారు. మసీదులో పలు అవసరాలను స్టేట్ వక్ఫ్‌బోర్డు సభ్యుడు హాజీ ముఖ్రం హుస్సేన్, మసీదు కమిటీ పెద్దలు ఎంపీ దృష్టికి తీసుకురాగా త్వరలోనే వాటిని ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ప్రత్యేక ప్రార్థనల తర్వాత ఇఫ్తార్ విందులో మహ్మద్‌అమీర్, టీడీపీ నాయకులు గంధం పల్లంరాజు, చిక్కాల గణేష్‌సతీష్‌రాజు, నాయకులు మద్దాల చంటి, ప్రభాత్, మసీదు కమిటీ సభ్యుడు మొయినుద్దీన్, మహ్మద్ బషీర్, హుస్సేన్ పాల్గొన్నారు.

2 నుంచి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం స్లాట్ బుకింగ్

అమలాపురం టౌన్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ 2 నుంచి అమలాపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్టు జిల్లా రిజిస్ట్రార్ సీహెచ్ నాగలింగేశ్వరరావు తెలిపారు. రిజిస్ట్రేషన్ స్టాంపులశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు ముందుగానే స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చునన్నారు. రిజిస్ట్రేషన్‌కోసం స్లాట్ టైమ్‌లో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. దీనివల్ల త్వరితగతిన రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవచ్చునని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలి: ఫ్యాప్టో ఛైర్మన్

అమలాపురంటౌన్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం రోడ్‌మ్యాప్ ప్రకటించాలని ఫ్యాప్టో రాష్ట్ర ఛైర్మన్ లంకలపల్లి సాయిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. 12లక్షలమంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన 11వ పీఆర్సీ, డీఏ, సరెండర్ లీవ్, సీపీఎస్ ఉద్యోగుల బకాయిలతో కలిపి రూ.23వేలకోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. తక్షణం బకాయిలు చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీయూ జిల్లాశాఖ కార్యాలయంలో ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక బకాయిలు రూ.30వేల కోట్లు ఉండగా ఇటీవల రెండు విడతలుగా రూ.7300కోట్లు చెల్లించారన్నారు. 2024, జనవరినుంచి ఇప్పటివరకు మూడు విడతలు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణం ఒక డీఏ అయినా మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో ఎస్టీయూ, యూటీఎఫ్, ఏపీటీఎఫ్ 257, ఏపీటీఎఫ్ 1938, ఏపీపీటీఏ సభ్యులతో జిల్లాశాఖ ఫ్యాప్టో కార్యవర్గాన్ని సాయిశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ జిల్లా ఛైర్మన్‌గా ఎంటీవీఏఎస్ సుబ్బారావు(యూటీఎఫ్), ప్రధాన కార్యదర్శిగా పోతంశెట్టి దొరబాబు(ఎస్టీయూ), కోశాధికారిగా కె.రామచంద్రం(ఏపీటీఎఫ్ 257), డిప్యూటీ సెక్రటరీ జనరల్స్‌గా పెంకే వెంకటేశ్వరరావు(యూటీఎఫ్), సరిదే సత్యపల్లంరాజు(ఎస్టీయూ), ఎస్ఎన్ మునేశ్వరరావు(ఏపీటీఎఫ్ 1938), కార్యదర్శులుగా షబ్బీర్‌హుస్సేన్ (ఏపీపీటీఏ), గిడ్డి వీరవెంకటసత్యనారాయణ (ఏపీటీఎఫ్ 1938), అబ్దుల్ రహీమ్ (ఏపీటీఎఫ్ 257)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


ఫ్యాప్టో జిల్లా నూతన కార్యవర్గంతో రాష్ట్ర ఛైర్మన్ సాయిశ్రీనివాస్


అయినవిల్లి శ్రీసిద్ధివినాయకస్వామి

విఘ్నాలు తొలగించే
సిద్ధి వినాయకుడు

● భక్త జనసంద్రంగా అయినవిల్లి క్షేత్రం

అయినవిల్లి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వరస్వామివారి క్షేత్రానికి విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం ఉగాది సందర్భంగా భక్తులు పోటెత్తారు. తొలిపూజలు అందుకునే దైవం, విఘ్నాలు తొలగించి బుద్ధి, సిద్ధులను ప్రసాదించే విఘ్నేశ్వరున్ని నూతన సంవత్సరం సందర్భంగా దర్శించుకుంటే విఘ్నాలు తొలగుతాయని భక్తుల విశ్వాసం. ఉదయం నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. క్యూలైన్లు, రహదారులు, ఆలయ మండపాలు, వీధులు భక్తులతో కిక్కిరిశాయి. పార్కింగ్‌కు స్థలం లేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ముక్తేశ్వరం, రావులపాలెం, ముమ్మిడివరం వైపు వెళ్లే రహదారిపై టెంట్లు వేసి క్యూలైన్లు ఏర్పాటుచేశారు. ట్రాఫిక్‌ను బైపాస్ రహదారి మీదుగా మళ్లించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటలు, అన్నప్రసాద స్వీకరణకు రెండు గంటలు సమయం పట్టింది. క్యూలైన్‌లో భక్తులకు తాగునీరు ఏర్పాటు చేశారు. ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సేవలు అందించారు. పంచాంగ శ్రవణం నిర్వహించారు.

హోటల్‌లోకి దూసుకుపోయిన కారు

● ఐదుగురికి తీవ్రగాయాలు

● బాలుడి పరిస్థితి విషమం


మండపేట బైపాస్‌రోడ్డులో హోటల్‌లోకి దూసుకుపోయిన కారు

మండపేట, మార్చి30(ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ కోనసీమజిల్లా మండపేట బైపాస్ రోడ్డులో ఆదివారం సాయంత్రం కారు బీభత్సం సృష్టించింది. జొన్నాడ నుంచి కాకినాడకు వెళుతున్న కారు మండపేట ఏడిద నాలుగు రోడ్ల బైపాస్ జంక్షన్‌కు వచ్చేసరికి కారు అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో కపిలేశ్వరపురం మండలం వల్లూరు నుంచి దుళ్ల వెళుతున్న తండ్రి, కుమారులను కారు ఢీకొట్టి అక్కడే ఉన్న హోటల్‌లోకి దూసుకుపోయింది. ఈప్రమాదంలో హోటల్ నిర్వాహకురాలితోపాటు మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈసంఘటనకు సంబంధించి పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండపేట ఏడిద బైపాస్‌రోడ్డు వద్ద ఆదివారం నలుగురు వ్యక్తులతో జొన్నాడ నుంచి కాకినాడకు వెళుతున్న కారు అదుపు తప్పి కపిలేశ్వరపురం మండలం వల్లూరుకు చెందిన తండ్రీకొడుకులు పొడగట్లపల్లి రాంబాబు(42) కుమారుడు హెమంత్ (14)తో దుళ్లకు బయలుదేరాడు. వారు ఆదివారం సాయంత్రం బైపాస్‌రోడ్డు జంక్షన్ వద్ద రోడ్డు దాటే సమయంలో జొన్నాడ నుంచి వేగంగా దూసుకువచ్చిన కారు ఢీకొట్టిందన్నారు. ఈప్రమాదంలో రాంబాబుకు స్వల్పగాయాలు కాగా అతడి కుమారుడు హెమంత్‌కు తీవ్ర గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ హెమంత్‌ను కాకినాడ ఆసుపత్రికి తరలించారు. కారు పక్కనే వున్న పాకలో హోటల్ నిర్వహిస్తున్న నిర్వాహకురాలు మంచు లక్ష్మితోపాటు అక్కడవున్న పిట్టా సంతోష్, కుడిపూడి శ్రీనులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని స్థానికులు మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించారు. నలుగురు మండపేటలో చికిత్స పొందుతుండగా తీవ్రంగా గాయపడ్డ బాలుడిని కాకినాడకు తరలించారు. బాలుడి పరిస్థితి విషమయంగా ఉందని పోలీసులు తెలిపారు. ఈసంఘటనపై బాధితులు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేస్తున్నామని పట్టణ ఇన్‌చార్జి ఎస్.ఐ చంటి తెలిపారు. కారు ఢీకొట్టిన ప్రమాదంలో హోటల్‌తోపాటు పలు ద్విచక్రవాహనాలు కూడా దెబ్బ తిన్నాయని పోలీసులు తెలిపారు.


పుష్పాలంకరణలో సత్యదేవుడు


అనంతలక్ష్మి అమ్మవార్లు, దేవస్థానం పంచాంగం ఆవిష్కరిస్తున్న ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్

శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో

సత్యదేవుడి ఖ్యాతి మరింత ఇనుమడిస్తుంది

● రత్నగిరిపై ఘనంగా ఉగాది వేడుకలు

● ప్రత్యేక ఆకర్షణగా అలంకరణలు

అన్నవరం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): రత్నగిరిపై ఉన్న సత్యదేవుడికి శ్రీ విశ్వావసు నామసంవత్సరంలో స్వామిఖ్యాతి మరింత ఇనుమడిస్తుందని భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు అందుతాయని దేవస్థానం వేదపండితులు గొల్లపల్లి వెంకటరామ గణపతి పేర్కొన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకుని అనివేటి మండపంలో ఆయన పంచాంగ పఠనం చేశారు. ముందుగా అనివేటి మండపాన్ని సుగంధభరిత పుష్పాలు, వివిధ ఫలాలతో తీర్చిదిద్దారు. వెండి సింహాసనంపై స్వామి,అమ్మవార్లను మరోవేదికపై క్షేత్ర పాలకులు సీతారాములను ఆశీనులు గావించి గణపతిపూజ, పుణ్యాహవచనం నిర్వహించగా దేవస్థానం ముద్రించిన పంచాంగాన్ని ఈవో వీర్ల సుబ్బారావు, చైర్మన్ రోహిత్‌లు ఆవిష్కరించారు. మఖ నక్షత్రజాతకులు అయిన సత్యదేవుడి ఆదాయం 11, వ్యయం 11 కాగా ఆదాయానికి తగ్గట్టుగా భక్తులకు సౌకర్యాల కల్పన జరుగుతుందన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి సకల జీవకోటి సుఖసంతోషాలతో నిండిఉంటారన్నారు. ఈసందర్భంగా రాజమహేంద్రవరంనకు చెందిన ఉప్పు లూరి సత్యనారాయణ అవధాని, పశ్చిమగోదావరిజిల్లాకు చెందిన గొల్లపల్లి వెంకటనాగ శ్రీరామ అవధానులను శాలువా కప్పి నగదు పారితోషికం అందించి పండిత సత్కారాలు గావించారు. అనంతరం భక్తులకు పంచాంగాలను ఉచితంగా పంపిణీచేసి ఉగాది పచ్చడి వితరణ గావించారు. చతుర్వేదపండితులు వేదస్వస్తితో పంచాంగశ్రవణం ముగించారు. 10గం టలకు తూర్పురాజగోపురం వద్ద స్వామి,అమ్మవార్లను వెండిరథంపై భక్తుల గోవిందనామస్మరణల నడుమ ముమ్మారు ప్రదక్షణ గావించారు. దేవస్థానం తూర్పురాజగోపురం వద్ద పుష్పాలంకరణతో ఏర్పాటుచేసిన పూర్ణకుంభం నమూనా భక్తులను విశేషంగా ఆకర్షించింది. ఆదివారం రాత్రి సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లకు కొండదిగువ వెండి గజవాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఈవో సుబ్బారావు, చైర్మన్ రోహిత్‌లు టెంకాయి కొట్టి గ్రామసేవ ప్రారంభించారు.


వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పోటెత్తిన భక్తులు

గోవిందనామస్మరణతో
మార్మోగిన వాడపల్లి

● ఆకట్టుకున్న పుష్పాలంకరణ ● అన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉగాది పర్వదిన వేడుకలలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి భక్తజనం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని వివిధ పుష్పాలతో ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆలయాన్ని అలంకరించారు. ధ్వజస్తంభం, ప్రకార మండపం, వసంత మండపంలలో ఫలపుష్పాలంకరణ నిర్వహించారు. ఫొటోషూట్ వద్ద భక్తుల సందడి నెలకొంది. అశేష భక్తజనం గోవిందనామస్మరణతో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.5,14,245 లభించినట్టు ఉప కమిషనర్, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. కోనసీమ జిల్లా ఏఎస్పీ ఏవీఎల్ ఎంవీ ప్రసాద్ కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.. వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు. స్వామివారి చిత్రపటం అందజేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి పెనుగొండ మండలం సిద్ధాంతానికి చెందిన కసుకుర్తి వెంకటరమణ- సుగుణసుందరి దంపతులు రూ.1,01,116 విరాళం సమర్పించారు. దాతలకు స్వామివారి చిత్రపటం అందించారు.

శుభాలు అందించే నూకాంబికా అమ్మవారు

ఉగాది రోజున చింతలూరు అమ్మవారి దర్శనానికి క్యూకట్టిన భక్తులు


నూకాంబిక అమ్మవారి దర్శించుకుంటున్న ఎమ్మెల్యే బండారు.

ఆలమూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఉగాది పర్వదినం కావడంతో చింతలూరు నూకాంబికా అమ్మవారిని దర్శించుకోవడం కోసం భక్తులు క్యూకట్టారు. భక్తులు అధికసంఖ్యలో తరలిరావడంతో చింతలూరు ఒక్కసారిగా కిక్కిరిసిపోయింది. గోదావరి జిల్లాలో పేరుగాంచిన జాతరగా గుర్తింపు పొందిన చింతలూరు నూకాంబికా అమ్మవారిని ఉగాది రోజున దర్శించుకుంటే శుభాలు కలుగుతాయనే నమ్మకంతో భక్తులు వస్తుంటారు. దీంతో భక్తులు రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయ కార్యనిర్వహణాధికారి ఉండవల్లి వీర్రాజుచౌదరి, ఉత్సవ ప్రత్యేకాధికారి బాలాజీ రామ్‌ప్రసాద్, ఉత్సవ సేవాకమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయవద్ద నూకాంబికా అమ్మవారికి బద్ది కడుగుట కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం చింతలూరు వెంకటాచలం ఆధ్వర్యంలో పంచాంగ శ్రావణం నిర్వహించారు. చింతలూరు నూకాంబికా అమ్మవారిని ఉగాది పర్వదిన సందర్భంగా కొత్తపేట నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు అమ్మవా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేనపార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, డీసీ ఎంఎస్ మాజీ చైర్మన్ కె.వీ.సత్యనారాయణరెడ్డితోపాటు పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఎమ్మెల్యే బండారుకు ఆలయ మర్యాదలతో డోలు సన్నాయితో వేదపండితుల మంత్రోచ్ఛరణలతో ఆలయ ఈవో ఉండవల్లి వీర్రాజు సేవా కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

సీఆర్సీ సేవలు అభినందనీయం



రావులపాలెం సీఆర్సీలో విడాకులు కావాలి నాటక ప్రదర్శన చేస్తున్న కళాకారులు, మేకప్ ఆర్టిస్ట్ అడవి శంకరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు, సినీనటుడు తనికెళ్ల భరణి, జనసేన ఇన్‌చార్జ్ శ్రీనివాస్

● ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

● ఆకట్టుకున్న నాటిక ప్రదర్శనలు

రావులపాలెం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అంతరించిపోతున్న నాటిక కళను ప్రోత్సహించేందుకు సీఆర్సీ అందిస్తున్న ప్రోత్సాహకం అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం సీఆర్సీ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో 25వ ఉగాది ఆహ్వాననాటికల పోటీ ఆదివారంరాత్రి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేనపార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, సీఆర్సీకాటన్ కళాపరిషత్ గౌరవాధ్యక్షుడు తనికెళ్ళ భరణి ప్రారంభించారు. మొదటిరోజు ఆదివారం రాత్రి అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి విడకాలు కావాలి నాటికను ప్రదర్శించారు. దర్శకత్వం గంగోత్రి సాయి, రచన వల్లూరి శివప్రసాద్ నిర్వహించారు.

అదే విధం గా రెండవ నాటికగా అమరావతి ఆర్ట్స్ గుం టూరు వారి చిగురుమేఘం ఈ నాటికకు దర్శకత్వం వేపూరి హరిబాబు, కావూరి సత్యనారాయణ వ్యవహరించారు. విడాకులు కావాలి నా టిక భార్య భర్తలు రిటైర్డ్ అయిన తరువాత మొగుడుపెళ్ళం గొడవపడి ఒకరినొకరు అర్థం చేసుకోకుండా విడాకులు కోసం కోర్టుకు వెళ్తారు. చివరకు వయ్యస్సు పెరిగి శరీర భాగాలు సహకరించక విడాకులు వద్దని కలిసిపోతారు. భార్యభర్తలు మధ్య గొడవలు వచ్చిన సర్దుకుపోవాలే తప్ప గొడవలు పెంచుకుని కోర్టుకు వెళ్ళకూడదనే సందేశంతో ఈ నాటిక ప్రదర్శన సాగింది. ఈ చిగురుమేఘం నాటిక కళాకారుల పోషించిన పాత్ర సన్నివేశాలు ప్రేక్షకులను కంటతడి పెట్టించాయి. అలాగే హైదరాబాద్‌కు చెందిన మేకప్ ఆర్టిస్ట్ అడవి శంకరరావుకు సీఆర్సీ కాటన్ కళాపురస్కారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, పరిషత్ గౌరవ అధ్యక్షుడు తనికెళ్ళ భరణితోపాటు పలువురు అందించి సత్కరించారు. కార్యక్రమంలో కళాకారులు గుండు సుదర్శన్, గౌతంరాజు, జోగినాయుడుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎస్.పైడిపాలలో ఇరువర్గాల ఘర్షణ

● 11 మందిపై కేసు నమోదు

● 144 సెక్షన్ అమలు

రౌతులపూడి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా రౌతులపూడి మండలం ఎస్.పైడిపాల గ్రామంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య శనివారంరాత్రి 11 గంటల సమ యంలో ఘర్షణ జరిగింది. టీడీపీ కార్యకర్త పుట్టిన రోజు, టీడీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రెండు కేక్‌లు తీసుకుని సెంటర్లో కట్ చేశారు. వైసీపీ కార్యకర్త బైక్‌పై వచ్చి వాటిని కాలితో తన్నాడు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. స్థానికుల సమాచారంతో ఎస్ఐ వెంకటేశ్వరరావు సంఘటనా స్థలికి చేరుకుని ఇరువర్గాల వారికి చెదరగొ ట్టారు. 11 మందిపై కేసు నమోదు చేశారు. ఎటువంటి గొడవలు జరుగకుండా గ్రామంలో సెక్షన్ 144 విధించారు.

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే...

రంజాన్



● ఈ మాసంలోనే ఖురాన్ అవతరణ


ఢిల్లీకి చెందిన మతగురువు మౌలానాసయ్యద్‌తాజిమ్ అబ్బాస్‌రిజ్విసాహెబ్‌ఖిబ్లా

ముమ్మిడివరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం. ఈ మాసంలోనే పవిత్ర దైవగ్రంథం దివ్య ఖురాన్ ఆవిర్భవించింది. రంజాన్ పండుగకు మరోపేరు ఈద్ ఉల్ ఫితర్. ఈనెలలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్ర జకాత్, దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన జాతీయతకు సాంస్కృతిక వికాసానికి దోహదం చేస్తుంటాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేహం దాగి ఉంటుంది. పండుగ మానవాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లింలు చాంద్రమాన క్యాలెండర్‌ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయా క్యాలెండర్‌లో 9వనెల రంజాన్. దీన్ని ముస్లింలు పవిత్రమైనదిగా భావిస్తారు.

దాన ధర్మాలకు ప్రత్యేక స్థానం

ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన రోజా ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్తలా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్టు చరిత్ర చెబుతుంది. ఈ మాసంలో రోజుకు ఐదుసార్లు నమాజుతో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఈ పవిత్ర మాసంలో దాన ధర్మాలకు కూడా ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం.

రంజాన్.. ఈదుర్ ఫితర్

ప్రతి మాసంలో శుక్రవారం రోజున ముస్లింలు నమాజు చేయడం ఆనవాయితీగా వస్తుంది. రంజాన్ మాసంలో మత పెద్దలతో నమాజు చేయించడం ప్రాశస్త్యమైనది. మసీదుకు వెళ్లలేనివారు తాము ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకుని ప్రార్థన చేసి భగవంతుడికి కృపకు పాత్రలవుతారు. ముస్లింలకు రంజాన్ ఆఖరి పది రోజులు ఇళ్లు వదిలి మసీదులో ఉంటూ మహ్మద్‌ప్రవక్త అల్లాహ గురించి ప్రదర్శనలతో ఆధ్యాత్మిక భవాన్ని పెంపొందించుకుంటారు. రంజాన్ పండుగను ఈదుర్ ఫితర్ అని అంటారు. నెలపొడుపు, చంద్రుని దర్శించిన తర్వాత రోజు ఉదయం పండుగను జరుపుకుంటారు.

పేదలకు దానం చేయాలి

● మొల్లా ముస్తఫా మసీదు ఇమామ్ మొహమ్మద్ రజా



అమలాపురం టౌన్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు విధిగా దానధర్మాలు చేసిన వ్పుడే అల్లా కరుణిస్తాడు. పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని విధిగా పఠించాలి. పఠించలేని వారు వినాలి. ముస్లింలు తమ సంపాదనలో భాగంగా బంగారం, వెండి, ఇతర ఆదాయాల మీద జకాత్ తప్పనిసరిగా తీసి పేదలకు పంచాలి. కడుపు లో ఉన్న బిడ్డతో సహా ప్రతిఒక్కరూ రూ.80 ఫిత్రా కింద చెల్లించాలి. నెలవంకను చూసి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభించి మళ్లీ నెలవంకను చూసి ఉపవాస దీక్షను విరమిస్తారు. రంజాన్ సందర్భంగా మసీదులో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తాం. రాజస్థాన్, జైపూర్ నుంచి వచ్చిన మత గురువులు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారు.

కృష్ణకుమార్‌కు కళారత్న పురస్కారం


సీఎం చంద్రబాబు, మంత్రి కందుల దుర్గేష్ నుంచి కళారత్న పురస్కారాలు అందుకుంటున్న కృష్ణకుమార్, రాష్ట్ర ప్రత్యేక దళం కమాండెంట్ డాక్టర్ నరసింహారావు దంపతులు, కత్తిమండ ప్రతాప్

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కళారత్న (హంస) పురస్కారం అందుకుంటున్న కాకినాడకు చెందిన ప్రముఖ నాట్యాచార్యుడు కృష్ణకుమార్.

నరసింహారావు దంపతులకు..

పి.గన్నవరం: రాజమహేంద్రవరం జోన్ కమాండెంట్ డాక్టర్ కొండా నరసింహారావు, అలివేలు మంగాదేవి దంపతులకు కళారత్న (హంస) పురస్కారాన్ని సీఎం చంద్ర బాబునాయుడు అందించారు. వారికి పలువురు అధికారులు, నాయకులు అభినందనలు తెలిపారు.

డాక్టర్ ప్రతాప్‌కు..

అంతర్వేది: సీఎం చంద్రబాబునాయుడు చేతులమీదుగా సఖినేటిపల్లి మండలానికి చెందిన శ్రీశ్రీకళావేదిక సీఈవో, ప్రముఖ కవి, రచయిత, సాహితీవేత్త డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కళారత్న (హంస) పురస్కారాన్ని ఆదివారం అందుకున్నారు.

అనుమానం పెనుభూతమై.. భర్తే కాలయముడై..

● విద్యుత్ వైరుతో భార్యను హతమార్చిన భర్త

● యర్రయ్యపేటలో ఘటన


మృతురాలు పద్మ శవాన్ని పరిశీలిస్తున్న పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు, తుని సీఐ చెన్నకేశవరావు


భర్త దారకొండ

తొండంగి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఉగాది పండుగ ప్రపంచానికి ఉషస్సులు అందిస్తే ఆ ఇంట భర్తే కాలయముడై కట్టుకున్న భార్య ఉసురుతీసి పిల్లల్ని అనాథలుగా మార్చాడు. ఊరంతా అమ్మవార్ల సంబరాల్లో మునిగి తేలుతుంటే వ్యసనాలకు బానిసైన భర్త భార్య ఉసురు తీసే పనిలో ఉన్నాడు. కాకినాడ జిల్లా తొండంగి మండలం యర్రయ్యపేట శివారు కొత్తపేటలో గోసల పద్మ అనే వివాహిత హత్యకు గురైంది. పెద్దాపురం ఎస్‌డీపీవో శ్రీహరిరాజు, తునిరూరల్ సీఐ చెన్నకేశవరావు, ఎస్ఐ జగన్మోహన్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. జరిగిన సంఘటనకు సంబంధించి పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. గోసలపద్మ (34), ధారకొండలు భార్యాభర్తలు. వీరిద్దరికీ కుమారుడు, కుమార్తె ఇరువురు సంతానం. భార్యాభర్తల మధ్య సఖ్యత లేకపోవడంతో తరచూ గొడవలు పడుతూ ఉండేవారు, వ్యసనాలకు, తాగుడుకు బానిసగా మారిన భర్త దారకొండ కుటుంబాన్ని పట్టించుకోకుండా తిరిగేవాడు. భార్య ప్రవర్తనను అనుమానించేవాడు. తరచూ ఈ విషయమై భార్యతో గొడవపడుతూ ఉండేవాడు. ఈనేపథ్యంలో శనివారంరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న పద్మ మెడకు విద్యుత్ వైరింగ్‌కు ఉపయోగించే వైరు చుట్టి గట్టిగా బిగించడంతో ఊపిరాడక మరణించింది. వీరికి కుమార్తె లాశ్య(13), కుమారుడు సిద్దు(14) ఉన్నారు. వీరిద్దరు ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్నారు. మృతురాలికి ఏడుగురు అక్కాచెల్లెళ్లు ఉ న్నారు. విషయం తెలిసిన వెంటనే మృతురాలి బంధువులు, అక్కాచెల్లెళ్ల రోదనలతో గ్రామమంతా నిండి పోయింది. ప్రశాంతంగా ఉండే గ్రామంలో జరిగిన సంఘటన ఉలిక్కిపడేలా చేసింది. మృతురాలి సోదరి చొక్కా అశ్విని ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు దారకొండను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

త్వరలో రాష్ట్రంలో వైసీపీ ఖాళీ

● జగన్ పూర్తిగా లండన్‌కు పరిమితమై వైద్యం చేయించుకోవచ్చు ● మంత్రి వాసంశెట్టి సుభాష్

అనపర్తి, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వైసీపీ ఖాళీ కాబోతుందని, ఇప్పటికే అనేకమంది నాయకులు టీడీపీ, బీజేపీల్లో చేరారని, 151నుంచి 11 సీట్లకు పడిపోవడంతో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి మతి భ్రమించిందని, అందుకే వైద్యంకోసం లండన్ వెళ్లి వస్తున్నారని, ఇక లండన్‌లో ఉండి పూర్తి వైద్యం చేయించుకోవచ్చని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం తూర్పుగోదావరిజిల్లా అనపర్తిమండలం రామవరంలో ప్రభుత్వ హోమియో వైద్యశాలను అనపర్తి, మండపేట ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావులతో కలిసి మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి పేదవాడికి వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ హోమియో ఆసుపత్రి శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా సచివాలయంలో ఆసుపత్రిని ఏర్పాటు చేశామని, రూ.20లక్షలతో త్వరలోనే ఆసుపత్రికి నూతన భవన నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం రామవరంలో టీడీపీ ఇన్‌చార్జి నల్లమిల్లి మనోజ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి సుభాష్ మాట్లాడారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, మాజీ ఎంపీటీసీ గోవిందరెడ్డి, మాజీ సర్పంచ్ గొలుగూరి భూలక్ష్మి, పలువురు పంచాయతీ వార్డు సభ్యులు సుమారు 50 మంది కార్యకర్తలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. వీరికి మంత్రి సుభాష్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావులు పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. వైసీపీ నాయకుడు వైరా సూరిబాబు ఎమ్మెల్యే నల్లమిల్లి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. మంత్రి సుభాష్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి, వేగుళ్ళలను రామవరం నాయకులు సత్కరించారు.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంకు దేశంలోనే ప్రముఖ స్థానం

● అమలాపురంలో షోరూంను ప్రారంభించిన మంత్రి సుభాష్


అమలాపురంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్ చిత్రంలో ఎంపీ హరీష్‌మాధుర్

అమలాపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దేశంలోనే ప్రముఖ స్థానాన్ని దక్కించుకుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. అమలాపురం పట్టణంలోని మెయిన్ రోడ్డులో కొల్లూరు గున్నయ్య భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. షోరూంలోని వివిధ విభాగాలను అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు,మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్‌లు ప్రారంభించారు. మలబార్ గోల్డ్‌లో అత్యాధునిక మోడల్స్ నేటి తరం వారినే కాకుండా అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటాయని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. మలబార్ గోల్డ్‌ను ఆదరించే ప్రత్యేక కస్టమర్లు ఉండడం విశేషమని ఎంపీ హరీష్, ఎమ్మెల్యే ఆనందరావులు పేర్కొన్నారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచంలోని 13 దేశాల్లో 380కు పైగా మలబార్ షోరూంలను నిర్వహిస్తున్నట్టు మేనేజ్‌మెంట్ టీమ్ సభ్యుడు సిరాజ్ పీకే తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, గంధం పల్లంరాజు, కొల్లూరి చినబాబు, మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, కమిషనర్ కేవీఆర్ఆర్ రాజు, కోస్టల్ జోనల్ హెడ్ పెబిన్, బ్రాంచి హెడ్ అబిన్‌తోపాటు పలువురు రాజకీయ రంగ ప్రముఖులు పాల్గొన్నారు.

అమలాపురం

పూర్వ విద్యార్థుల సందడి

మామిడికుదురు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఉగాది పర్వదినాన మామిడికుదురు హైస్కూలులో 1985-86లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం సందడి చేశారు. ఆనాడు కలిసి చదువు న్న విద్యార్థులంతా ఒకచోట కలుసుకుని మధుర స్మృతులను గుర్తుచేసుకున్నారు. చిలిపి చేష్టలను గుర్తుచేసుకుని ఆనంద మునిగి తేలారు.

మల్లాడి ఇఫ్తార్ విందు

యానాం, మార్చి30(ఆంధ్రజ్యోతి): ముస్లింలకు పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆదివారం సాయంత్రం స్థానిక మసీదులో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు నాయకులు పెండెం సూర్యప్రకాష్, గిడ్ల చంద్రరావు, మల్లాడి శామ్యూల్ పాల్గొన్నారు.

విశ్రాంత జిల్లా జడ్జి మృతి



కాట్రేనికోన, మార్చి30(ఆంధ్రజ్యోతి): కాట్రేనికోన రామస్వామి తోటకు చెందిన విశ్రాంత జిల్లా న్యాయమూర్తి నల్ల రాజాప్రసాద్‌బాబా(70) శనివారంరాత్రి మృతిచెందారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. హైదరాబాదు, తెనాలి, భీమిలి, గుడివాడ, గుంటూరు, విశాఖపట్నంలలో న్యాయమూర్తిగా పనిచేశారు.

బాలబాలాజీ సన్నిధిలో భక్తుల కోలాహలం

మామిడికుదురు, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ఉగాది పురస్కరించుకుని అప్పనపల్లి బాలబాలాజీ సన్నిధి భక్తుల కోలాహలంతో కళకళ్లాడింది.ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ఉగాది వేడుకలు జరిపారు. ఆలయ వేదపండితులు జోస్యుల సోమయాజులు పంచాంగ శ్రవణం చేశారు. స్వామివారిని 3500మంది దర్శించుకోగా 1800మంది అన్నప్రసాదం స్వీకరించారు.



నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి

పి.గన్నవరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, శుభసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆకాంక్షించారు. ఉగాది సందర్భంగా నియోజకవర్గ క్యాంపు కార్యా లయంలో ఏర్పాటుచేసిన పంచాంగ శ్రవణంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు పాడి, పంటలతో నియోజవర్గం కళకళలాడాలని కోరుతూ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఉగాది పచ్చడి, పంచాంగాలను నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అందించారు. దాసరి వీరవెంకటసత్య నారాయణ, సయ్యపరాజు సత్తిబాబురాజు, మద్దా చంటిబాబు, సాధనాల శ్రీవెంకటసత్యనా రాయణ, సూదా బాబ్జి, పెనుమాల బాబ్జి, ఆది మూలం సూరయ్యకాపు, యడ్ల ఏసు, గుడాల ఫణి, యల్లమిల్లి చిట్టిబాబు, తాటికాయల శ్రీనివాసరావు, పాలూరి ఫణి, కోట రాజేంద్ర ప్రసాద్, అన్నాబత్తుల హనుమాన్, యన్నాబత్తుల వెంకటేశ్వరావు, గనిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏతప్పు చెయ్యను: ఎమ్మెల్యే గిడ్డి

నేను ఏ తప్పు చెయ్యను. నామీద అపోహపడి కొంతమంది అదిష్టానానికి ఫిర్యాదు చేశారు. నావల్ల ఒక్క తప్పు కూడా లేదు కాబట్టి ఫిర్యాదు చేసిన వారే సిగ్గుపడాలి అంటూ



పి.గన్నవరం: ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, మలికిపురం: ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

ఘనంగా విశ్వావసు ఉగాది వేడుకలు

ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు జరిగిన నీటిసంఘాల్లో, జరగబోయే సొసైటీల్లో, మార్కెట్‌కమిటీ నామినేటెడ్ పదవుల్లో పారదర్శకంగా పని చేశానన్నారు. ఇటీవల జరిగిన తప్పులు అదిష్టానం చేసిన పొరపాట్లు మాత్రమేనని, నాకు వాటికి ఏవిధమైన సంబంధం లేదన్నారు. నావల్ల తప్పుంటే ఎవరైనా నిలదీసి అడిగే హక్కు మీకు ఉందని స్పష్టం చేశారు.

వైభవంగా ఉగాది వేడుకలు

మలికిపురం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. విశ్వేశ్వరాయపురంలో ఆయన ఇంటి వద్ద పంచాంగ శ్రవణాన్ని దేవరకొండ శ్రీనివాసవెంకటరమణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉగాది వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన సంప్రదాయ నృత్య పదర్శన, కోలాట భజనలు ఆకట్టుకున్నాయి. పండితులు ఎమ్మెల్యే దేవకు ప్రత్యేక ఆశీర్వచనాలు చేశారు. ఈసందర్భంగా దేవ మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి, విద్యుత్ సమస్య, డ్రైనేజీ సమస్య, రోడ్లు, పారిశుధ్యం, ఉపాధి కల్పన వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నానని అన్నారు. నూతన సంవత్సరంలో అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా పంచాంగ శ్రవణం

అంతర్వేది, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింస్వామి ఆలయంలో ఉగాది పురస్కరించుకుని ఆలయంలో పంచాంగ శ్రవణాన్ని అర్చకులు ఆదివారం నిర్వహించారు. ముందుగా అర్చకస్వాములు స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం ఆలయంలో ఉదయంసుదర్శన హోమం, పంచాంగ శ్రవణం నిర్వహించి పండిత సత్కారాలు జరిపించారు. అలాగే శ్రీశారదా కళాక్షేత్ర కొత్తపేటవారి కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

ఆర్‌ఎస్ఎస్ ఆధ్వర్యంలో కవాతు

అమలాపురం రూరల్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది సందర్భంగా ఈదరపల్లి జనహిత కార్యాలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలపరిషత్ ఉపాధ్యక్షుడు అడపా సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. గ్రామ వీధుల మీదుగా పద సంచలనం (కవాతు) నిర్వహించారు.





'ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలి'

అమలాపురం టౌన్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): శ్రీవిశ్వావసు నామ సంవత్సరం ఉగాది వేడుకలను అమలాపురంలోని టీడీపీ కార్యాలయం వద్ద ఆదివారం వేడుకగా నిర్వహించారు. వేదపండితులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని వేదాశీర్వచనం అందజేశారు. ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుకు వేదాశీర్వచనం అందించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మాజీ జడ్పీటీసీ అధికారి జయవెంకటలక్ష్మి-బాబ్జి, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, గంధం శ్రీను, దున్నాల దుర్గ, మంథా ఫణి, నడింపల్లి సుబ్బరాజు పాల్గొన్నారు.

వైభవంగా సిరిపల్లమ్మ జాతర



అయినవిల్లి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): సిరిపల్లి గ్రామదేవత సిరిపల్లమ్మ జాతర వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి భక్తులు బారులుతీరి అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర మహోత్సవంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, గరగ నృత్యాలు ప్రదర్శించారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో తీర్థం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

కొండాలమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభం



ముమ్మిడివరం, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): కోరిన వెంటనే కోర్కెలు తీర్చే దేవతగా కొలిచే శ్రీకొండాలమ్మతల్లి జాతర మహోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఆదివారం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని నెలకొల్పి ప్రత్యేక పూజలు జరిపించారు.

సిద్ధి వినాయకుడి ఆదాయం రూ.5.87లక్షలు

అయినవిల్లి, మార్చి 30 (ఆంధ్రజ్యోతి): అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వర స్వామివారి దేవస్థానంలో ఆదివారం విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వేదపండితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్‌మాధుర్ తొలుత స్వామివారిని దర్శించుకుని పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. టీడీపీ నాయకులు మద్దాల సుబ్బారావుతో పాటు పలువురు ప్రముఖులు ఆయన వెంట ఉన్నారు. అయినవిల్లి శ్రీవిఘ్నేశ్వరస్వామివారి ఆదాయం రూ.5,87,348 వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. ఉగాదిని పురస్కరించుకుని 248 లఘున్యాస అభిషేకాలు, మూడు గరికపూజలు, 13 ఉండ్రాళ్ల పూజలు, 389 మంది ప్రత్యేక దర్శనం, 52మంది లక్ష్మీగణపతి హోమం, రెండు అక్షరాభ్యాసాలు, 184 ఆశీర్వచనాలతో పాటు అన్నప్రసాద విరాళం రూ.2,36,155తో కలిపి రూ.5.87లక్షలు ఆదాయం వచ్చినట్టు సత్యనారాయణరాజు తెలిపారు.

యానాంలో ఘనంగా ఉగాది వేడుకలు

యానాం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): యానాంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, సతీమణి ఉదయలక్ష్మి దంపతులకు బ్రాహ్మణసంఘ సభ్యులు, వేదపండితులు ఆశీర్వాదం అంజేశారు.

వీరేశ్వరస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం

ఐ.పోలవరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండలంలో ఉగాది వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సంప్రదాయాల ప్రకారం భక్తులు అమ్మవార్లకు ముడుపులు చెల్లించుకున్నారు. మురమళ్ళ వీరేశ్వరస్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయంలో యానాం వాస్తవ్యుడు నాగభట్ల సుబ్రహ్మణ్యశర్మ పంచాంగ శ్రవణం చేశారు.







చలివేంద్రం ప్రారంభం

రామచంద్రపురం(ద్రాక్షారామ), మార్చి 30(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ రామచంద్రపురం, వికాస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం బులుసు కల్యాణ మండపం వద్ద చలివేంద్రం ప్రారంభించారు. ఎస్ఐ ఎస్.నాగేశ్వరావు దీన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వికాస్ విద్యా సంస్థల అధినేత వాసంశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

108 చీరలతో అమ్మవారికి అలంకరణ

మండపేట, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండపేటలోనున్న వాసవీమాతను ఉగాదిని పురస్కరించుకుని ఆదివారం 108 చీరలతో అలంకరించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

ఘనంగా విశ్వావసునామ ఉగాది వేడుకలు

• ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు • పంచాంగ శ్రవణంలో పాల్గొన్న భక్తజనం



ఆత్రేయపురం: వాడపల్లి వెంకన్న ఆలయంలో పంచాంగ శ్రవణం



మండపేటలో ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల



రాయవరంలో ప్రత్యేక అలంకరణలో వెదురుపాక విజయదుర్గ అమ్మవారు

ద్రాక్షారామ, మార్చి 30(ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో ఉగాది వేడుకలతో పాటు వసంత నవరాత్రులను ప్రారంభించారు. భీమేశ్వరాలయంలో ఉదయం ఉగాది పురస్కారాల కార్యక్రమం జరగ్గా, మంత్రి సుభాష్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ఆయన పూజలు చేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమంలో మంత్రి చేతుల మీదుగా ఆలయ అర్చకులు కల్లేపల్లి ఫణికుమార్‌తో పాటు ఇతర అర్చకులు, వేద పండితులు, స్వస్తి వాచకులు, చండీహోమం దారులకు ఉగాది పురస్కారాలు అందచేశారు. వేద పండితులను సత్కరించి ఉగాది పురస్కారం అందచేశారు. ఆలయ అర్చకులు మంత్రిని సత్కరించారు.

పంచాంగ శ్రవణం: భీమేశ్వరాలయంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. పంచాంగ పూజ ఆలయ సహాయ కమీషనరు అల్లు వెంకటదుర్గా భవానీ, సర్పంచ్ కొత్తపల్లి అరుణ నిర్వహించారు. మేడవరపు గోపాలకృష్ణ పంచాంగ శ్రవణం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు. అవవిస్సు మాస్టారు కవి సమ్మేళనం జరిపారు.

మాణిక్యాంబ సన్నిధిలో వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం: ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో మాణిక్యాంబ అమ్మవారి సన్నిధిలో వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు.



ఆలమూరు మండలం సంధిపూడిలో జరిగిన కవి సమ్మేళనంలో కవులకు సత్కారం

అమ్మవారికి రాత్రి సువర్ణ, రజిత పుష్పార్చన వేదమంత్రాలతో ఆలయ అర్చకులు, వేదపండితుల బృందం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనరుతో పాటు, ఆలయ సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

రాయవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెదురుపాక విజయదుర్గా పీఠంలో విశ్వావసునామ సంవత్సర ఉగాది ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిపారు. తొలుత విజయదుర్గ అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు జరిపి ప్రత్యేక అలంకరణ జరిపారు. వేకువజామున పీఠానికి చేరుకున్న భక్తులకు గాడ్ కుమార్తె గాదే సత్య వెంకట కామేశ్వరి ఉగాది పచ్చడి, కుంకుమ ప్రసాదం అందించారు. ఈసందర్భంగా పీఠంలో భక్తులు అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు చేశారు. పీఠానికి హాజరైన భక్తులనుద్దేశించి గాడ్ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, విజయదుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, కామేశ్వరి దంపతులు, బలిజేపల్లి రమ, పెదపాటి సత్యకనకదుర్గ, పీఆర్వో బాబి, వేద పండితుడు చీమలకొండ వీరావధాని, పురోహితులు చక్రవర్తుల మాధవచార్యులు, భక్తులు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి పీఠంలో వసంత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అమ్మవారికి అర్చనలు, చతుర్వేద స్వస్తి, దర్బారు సేవ, నీరాజన మంత్ర పుష్పాలు నిర్వహించారు.

కె.గంగవరం, (ఆంధ్రజ్యోతి): మండలంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోటిపల్లి, యండగండి ఆలయాల్లో పురోహితులు పంచాంగ శ్రవణం చేశారు. భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు.

సంధిపూడిలో ఉగాది కవి సమ్మేళనం

ఆలమూరు, (ఆంధ్రజ్యోతి): ఆలమూరు మండలం సంధిపూడిలో విశ్వావసు నామ సంవత్సరం సందర్భంగా ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఉగాది వేడుకల్లో భాగంగా ఆదివారం పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనం నిర్వహించారు. బాలమందిరం వ్యవస్థాపకుడు కృష్ణశ్రీ అధ్వర్యంలో నిర్వహించిన కవితల పోటీల విజేతలను సత్కరించారు. అనంతరం కవి సమ్మేళనం జరగ్గా, కవులు కె.గౌరిమల్లిక్, సూర్య ఆకుల, ఎన్.శిరీష, గొడవర్తి శ్రీనివాస్ రచించిన కవులను పద్య రూపంలో వినిపించారు. కవులను పలువురు సన్మానించారు.

ఘనంగా పంచాంగ శ్రవణం

ఆత్రేయపురం, (ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ సంవత్సరం ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం వసంత మండపంలో వేద పండితుడు ఫణికుమార్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పంచాంగ శ్రవణం చేశారు. ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు పాల్గొన్నారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, కూటమి నేతలు, సిబ్బందికి భక్తులకు పంచాంగాలు, విసినకర్రలను పంపిణీ చేశారు. ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం జరగ్గా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో ప్రముఖుల సందడి: వాడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం ప్రముఖుల తాకిడి నెలకొంది. కొవ్వూరు ఆర్డీవో డాక్టర్ రాణిసుష్మిత, సినీనటులు గౌతం రాజు, జోగినాయుడు, రాష్ట్ర ఇరిగేషన్ ఈఎన్‌సీ వెంకటేశ్వరావు కుటుంబ సభ్యులు స్వామివార్లను దర్శించుకున్నారు. అర్చక బృందం వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. వారికి స్వామివారి చిత్రపటంతో పాటు, ప్రసాదాలను అందజేశారు.

కపిలేశ్వరపురం, (ఆంధ్రజ్యోతి): కపిలేశ్వరపురంలోని పాపవినాసేశ్వర, అగస్త్యేశ్వరస్వామి, అంగర వేణుగోపాలస్వామి, శ్రీవైభవ వెంకటేశ్వర స్వామి, పడమరఖండ్రికలో ఖండేశ్వరస్వామి, టేకిలో శ్రీపార్వతీ సోమేశ్వరస్వామి ఆలయాల్లో వేదపండితులు పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా ఆలయాల్లో నిర్వహించిన పంచాంగ శ్రవణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు వేద పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా ఆలయాల ఈవోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట,(ఆంధ్రజ్యోతి): ఉగాది వేడుకల్లో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పాల్గొన్నారు. మండపేటలోని కమ్మ సంఘ ఆధ్వర్యంలో ఆదివారం ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన పంచాంగాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, మల్లిపూడి గణేష్, వల్లూరి చిన్నారావు, వల్లూరి విజయానంద పార్థసారది, రెడ్డి పుల్లాజీ తదితరులు పాల్గొన్నారు. రథం గుడి సెంటరులో వున్న అగస్త్యేశ్వర జనార్ధనస్వామి ఆలయంలో జరిగిన ఉగాది వేడుకల్లో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. వేద పండితులు పంచాంగ శ్రవణం అనంతరం ఆయన్ను ఆశీర్వదించారు. అంతకు ముందు ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నేతలు అవసరాల వీర్రాజు, జొన్నపల్లి సూర్యారావు తదితరులు వున్నారు.



కపిలేశ్వరపురం: పడమరఖండ్రిక ఖండేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం

కొత్తపేట, (ఆంధ్రజ్యోతి): విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని ఆదివారం బండారు బుల్లిసత్యం కాపు కల్యాణ మండపంలో తెలగ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సభ్యులతో పాటు సోదరుడు జనసేన ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితుడు ఎస్.సోమయాజులు పంచాంగ శ్రవణాన్ని వినిపించగా అర్చకులు కోటిపల్లి సుబ్రహ్మణ్యం, రఘు పూజలు జరిపారు. అనంతరం స్వీట్లు, పంచాంగాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బూసి జయలక్ష్మి, కంఠంశెట్టి శ్రీనివాస్, ముద్రగడ సుబ్బారావు, పెనుమళ్ళ అన్నవరం తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేటలో జరిగిన పంచాంగ శ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కవి సమ్మేళనం: ఉగాదిని పురస్కరించుకుని కొత్తపేట కళాసాహితి ఆధ్వర్యంలో ప్రియదర్శిని బాలవిహార్ వద్ద కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ప్రముఖ కవి ఏఎస్ఆర్ పృధ్వీ, ఎం.సత్యనారాయణ తదితరులు కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రముఖ శిల్పి రాజకుమార్ వడయార్ కవులను దుశ్శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో కళా సాహితి అధ్యక్షత, కార్యదర్శులు పెన్మత్స హరిహరదేవలరాజు, గిడ్డి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రపురం(ద్రాక్షారామ), మార్చి 30 (ఆంధ్రజ్యోతి): సాయిబాబా కల్యాణ మండపంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు గాయత్రి బ్రాహ్మణ సమితి ట్రస్టు, త్యాగరాజ సంగీత సభ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. అమ్మావజ్ఝల సీతారామయ్య పంచాంగ శ్రవణం జరిపారు. ప్రముఖ కవి బంధకవి రామారావు, గాయకులు చెరుకూరి రామ్మూర్తి చదివిన ఉగాది కవితలు, పాటలు శ్రోతలను ఆకట్టుకున్నాయి. శ్రీరాయకిషోరి కూచిపూడి కళాక్షేత్రం రాజమహేంద్రవరం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. అల్పాదాయం గల వృద్ధులు, దివ్యాంగులకు ఉగాది నగదు పారితోషికం సుమారు 30 మందికి అందించారు. త్యాగరాజ సంగీత సభ భవన నిర్మాణానికి చెరుకూరి రామ్మూర్తి రూ.50వేలు, టీఎస్ వెంకటరామన్ రూ.6 లక్షలు విరాళం అందచేశారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి తటవర్తి శ్రీనివాస్, కోశాధికారి ఆరాధి శ్రీధర్, తటవర్తి రాఘవరాజు, అద్దంకి వెంకట ప్రభాకరరావు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



ఆత్రేయపురం మండలం వాడపల్లి ఆలయంలో సినీనటులు గౌతంరాజు, జోగినాయుడు



ప్రత్యేక అలంకరణలో రావులమ్మవారు

భక్తి శ్రద్ధలతో రావులమ్మ జాతర

కె.గంగవరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని భట్లపాలిక గ్రామ దేవత రావులమ్మ జాతర శనివారం రాత్రి జరిగింది. జాతరను పురస్కరించుకుని అమ్మవారి ఆలయాన్ని అందంగా అలంకరించారు. ఆదివారం అమ్మవారికి తీర్థం నిర్వహించారు. రామచంద్రపురం వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు.



ఆరేటమ్మకు ప్రత్యేక పూజలు

కె.గంగవరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): యర్రపోతవరం గ్రామ దేవత ఆరేటమ్మ ఆలయ నాల్గవ వార్షికోత్సవాన్ని ఆదివారం వైభవంగా జరిపారు. ఆలయంలో భక్తజనం ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ పంపన నాగమణి, వైఎస్ ఎంపీపీ దూడల నాగేశ్వరరావు, సర్పంచ్ పిల్లి రాంబాబు, వైస్ సర్పంచ్ పి.మని బాబు, పంపన సుబ్బారావు, మేడిశెట్టి రాంబాబు, లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.



వైభవంగా జానకమ్మ విజయదుర్గమ్మ తీర్థం

రాయవరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వెదురుపాక గ్రామస్తుల ఇలవేల్పు జానకమ్మ అమ్మవారి తీర్థాన్ని ఆదివారం ఘనంగా జరిపారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి జాతర జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గరగ నృత్యాలు, శక్తి వేషాలు ఆకట్టుకున్నాయి. వెదురుపాక-నదురుబాద రోడ్డు కూడలిలో ఉన్న లలితా విజయదుర్గ అమ్మవారి తీర్థం ప్రతి సంవత్సరం ఉగాది రోజున నిర్వహించడం ఆనవాయితీ. తీర్థం సందర్భంగా అమ్మవారికి భక్తులు, పసుపు, కుంకుమ, చీరలు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. రాయవరం, నదురుబాద, కొంకుదురు, వెదురుపాక పరిసర ప్రాంతాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఘనంగా కనకదుర్గమ్మ తీర్థం



అర్తమూరులోనున్న కనకదుర్గమ్మ

మండపేట, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అర్తమూరులోనున్న కనకదుర్గ అమ్మవారి తీర్థం ఆదివారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ ఉప సర్పంచ్ కర్రి సత్యనారాయణ రెడ్డి సారథ్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అర్తమూరుతోపాటు పలు గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఏప్రిల్ 1న పింఛన్ల పంపిణీకి రంగం సిద్ధం

పోలీసుస్టేషన్‌లో నగదును భద్రపరిచిన అధికారులు

మండపేట, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఏప్రిల్ 1న పంపిణీ చేసే పింఛన్లను శనివారం బ్యాంకుల నుంచి అధికారులు డ్రా చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నగదును డ్రా చేసిన అధికారులు ఆ నగదును స్థానిక పోలీసుస్టేషన్‌లో భద్రపరిచారు. ఏప్రిల్ 1న పంచాయతీ, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పింఛన్ దారులకు వాటిని పంపిణీ చేస్తారని అధికారులు తెలిపారు.

వాడపల్లి వెంకన్న కల్యాణోత్సవాలకు రాట ముహూర్తం

ఆత్రేయపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఏప్రిల్ 7 నుంచి వైభవంగా నిర్వహించనున్నారు. ప్రభుత్వం నోటిఫైడ్ ఫెస్టివల్ కావడంతో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ మహేష్‌కుమార్, ఆర్డీవో శ్రీకర్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఒక దఫా సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 4న రెండవ దఫా సమావేశం జరపనున్నారు. ఏప్రిల్ 8 స్వామివారి రథోత్సవం, తీర్థం, కల్యాణోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు రానున్నారు. స్వామివారి ఉత్సవాలకు సంబంధించి ఆదివారం ఆలయ ప్రాంగణంలో పందిరి రాట ముహూర్తం చేశారు. వేదపండితులు అర్చకులు, పెద్దలు రాట ముహూర్తంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం కల్యాణోత్సవ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం కల్యాణ తొలి ఆహ్వాన పత్రికను కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావుకు ఆలయ ఉపకమిషనరు నల్లం సూర్యచక్రధరరావు అందించారు.



కల్యాణోత్సవాలకు సంబంధించి పందిరి రాట ముహూర్తం చేస్తున్న దృశ్యం

ఆలయాల్లో అధికారుల ప్రత్యేక పూజలు

మండపేట, మార్చి 30(ఆంధ్రజ్యోతి): అర్తమూరులోని ఆలయాలను ఉమ్మడి జిల్లా జైళ్ల శాఖ అధికారి లక్ష్మణ్, ఉమ్మడి జిల్లా డీజేఎస్‌వో లక్ష్మణ్ కటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆర్తమూరులో వున్న కనకదుర్గ అమ్మవారిని, శివాలయంతో పాటు, వేణుగోపాల స్వామి ఆలయాలను వారు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో నిర్వాహకులు స్వాగతం పలికారు. ఉగాదిని పురస్కరించుకుని అర్తమూరులోనున్న ఆలయాలను దర్శించుకోవడం ఆనందంగా వుందని చెప్పారు. ఆయన వెంట అర్తమూరు ఉపసర్పంచ్ కర్రి సత్యానారాయణరెడ్డి, పెడపర్తి శివాలయం చైర్మన్ కర్రి మురళీకృష్ణరెడ్డి తదితరులు వున్నారు.

ఘనంగా అమ్మవారి ఉత్సవాలు

రావులపాలెం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రావులపాలెం మండలంలో అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముమ్మిడివర్పాడులో గరగాలమ్మ అమ్మవారి జాతర, ఈతకోట కనకదుర్గమ్మ అమ్మవారి జాతరతో పాటు మండల పరిధిలోని గ్రామదేవతల ఉత్సవాలు వైభవంగా జరిగాయి.

మానవత ఆశ్రమంలో విద్యార్థులకు ప్రతిభా పోటీలు

రాయవరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): మండలంలోని లొల్ల విశ్వమానవతా ఆశ్రమం లో ఆదివారం విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహించారు. విశ్వమానవతా సంస్థ వ్యవస్థాపకుడు అల్లూరి శ్రీనివాసచౌదరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అన్నమాచార్య కీర్తనలు, వ్యాసరచన, యోగా, భగవద్గీత శ్లోకాలపై పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస చౌదరి మాట్లాడారు. అనంతరం సంస్కార విద్య పుస్తకావిష్కరణ, గ్రంథాలయం హాల్ ప్రారంభించారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రైతులకు విశిష్ట పురస్కారాలు అందజేశారు. కార్యక్రమం లో స్వామి రఘువీరానంద మహరాజ్, మానవతా విద్యా లయ ప్రిన్సిపాల్ వి.జనార్ధన్‌రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులు, మానవత వలంటీర్లు పాల్గొన్నారు.



ప్రతిభా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



పోలీసు అధికారులను సత్కరిస్తున్న దృశ్యం

పోలీసుల సేవలు అభినందనీయం

ఆలమూరు, మార్చి 30(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు మందలించారని ఇంటి నుంచి పారిపోయిన ఆరుగురు బాలబాలికల కేసును గంటల వ్యవధిలో చేధించి విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసు అధికారులను ఎమ్మెలే బండారు సత్యానందరావుతో పాటు పలువురు నాయకులు అభినందించారు. బాలబాలికను గుర్తించడంలో డీఎస్పీ మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ సీహెచ్ విద్యాసాగర్, ఎస్ఐ ఎం.అశోక్‌లను ఆదివారం అభినందించారు. ఈసందర్భంగా సీఐ విద్యాసాగర్, ఎస్ఐ అశోక్‌లను సత్కరించి వారి సేవలను కొనియదారు. అనంతరం ఇంటి నుంచి పారిపోయిన విద్యార్థుల ఇంటికి వెళ్లి వారితో చర్చించారు. బాలబాలికలకు దుస్తులు, పుస్తకాలు అందించి మంచిగా చదువుకోవాలని ఎమ్మెల్యే బండారు, జనసేనపార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కెవీ.సత్యనారాయణరెడ్డితోపాటు పలువురు నాయకులు సూచించారు. కార్యక్రమంలో నియోజవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

కోటిపల్లిలో హెగ్డేవార్ జయంతి

కె.గంగవరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ కేశవ బలిరాం హెగ్డేవార్ జయంతిని కోటిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి చిట్టిబాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో తొలుత హెగ్డేవర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భద్రరాజు, అవసరాల రమణమూర్తి, కె.చందు, సలాది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సమావేశం

రావులపాలెం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రావులపాలెం సీఆర్సీ నూతన కార్యవర్గ, ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఆర్సీ అధ్యక్షుడిగా తాడి నాగమోహనరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్లమల్లి వీరరాఘవరెడ్డి, పరిషత్ డైరెక్టర్‌గా ఏ.సూర్య, సీఆర్సీ ఉపాధ్యక్షులుగా చిన్నం తేజారెడ్డి, కోశాధికారిగా కొవ్వూరి నరేష్‌కుమారరెడ్డి, జాయింట్ సెక్రటరీగా గండు వెంకట సూర్యనారాయణరాజుతో పాటు డైరెక్టర్లతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు.

బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిగా శ్రీదేవి

రాయవరం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య(ఏపీబీఎస్ఎస్ఎస్) ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెదురుపాక గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీదేవి ఎంపికయ్యారు. వెదురుపాకలో ఆమె మాట్లాడుతూ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్‌కే మనోహరరావు తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు చెప్పారు. బాధ్యతలు అప్పగించిన అధ్యక్షుడు సతీష్ శర్మకు, మనోహరరావుకు శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు.

నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వేగుళ్ల

కపిలేశ్వరపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి) : అంగరలోనున్న గ్రామదేవత నూకాలమ్మ అమ్మవారిని ఆదివారం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు దర్శించుకున్నారు. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని చీర, రవికె, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేసారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పుత్సల శ్రీనివాస్, బొల్లోజు నాని, మత్సా గంగరాజు తదితరులతో పాటు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆలయానికి వస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

పెడసనగంటికి ఉగాది పురస్కారం



రావులపాలెం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): రావులపాలానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులు పెడసనగంటి సీతారామశర్మ అవధానికి ప్రభుత్వం ఉగాది పురస్కారం ప్రకటించింది. ఈయన లోకకల్యాణార్థం వివిధ దేవాలయాల్లో పూజలు, ఆహోర యాత్ర పారాయణ చేయడంతో ప్రభుత్వం ఉగాది పురస్కారం అందచేసింది. పురస్కారం అందుకున్న ఆయన్ను గ్రామస్తులు అభినందించారు.

స్వామిప్రసాద్‌కు పురస్కారం

మండపేట, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ద్వారపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న గండి స్వామి ప్రసాద్ ఆదివారం ఉగాది పురస్కారం అందుకున్నారు. ఆదివారం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఆయన ఈ అవార్డును అందుకున్నట్టు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అవార్డు అందుకున్న ఆయన్ను పాఠశాల హెచ్‌ఎం సబితాల సుబ్రహ్మణ్యం, సాహితీవేత్త కవి బండారు రాము, కవి తలూరి నరేంద్ర, జేవీవీ మండపేట కార్యదర్శి గొడవర్తి సుధాకర్, తదితరులు స్వామిప్రసాద్‌ను అభినందించారు

అమ్మవారికి బంగారు సూత్రాల బహూకరణ

ఆత్రేయపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): ఆత్రేయపురం మండలం పేరవరం దానయమ్మతల్లి అమ్మవారి ఆలయంలో ఆదివారం ఉగాది సందర్భంగా వివిధ గ్రామాల భక్తులు దర్శించుకున్నారు. పేరవరానికి చెందిన దాసరి రామాంజనేయులు, అనంతలక్ష్మి దంపతులు అమ్మవారికి బంగారు సూత్రాలను బహుకరించారు. ఆలయ పూజారి వాటిని అమ్మవారికి అలంకరించారు

వాసవీ వనితా క్లబ్ అధ్యక్షురాలిగా వాకచర్ల

మండపేట. మార్చి 30 (ఆంధ్రజ్యోతి): ద్వారపూడి వాసవీక్లబ్ అధ్యక్షురాలిగా వాకచర్ల సత్యవేణి, కార్యదర్శిగా బొండాడ స్వాతి, ట్రెజరర్‌గా బోడా రమ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ద్వారపూడిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి కొనగళ్ల రాజా సుబ్బారావు, కె.మురళీకృష్ణ, వాసవీ క్లబ్ అధ్యక్షులు శ్రీకాకోళపు శంకర్ వనితా క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

'క్రైస్తవులపై దాడులు అరికట్టాలి'

ఆత్రేయపురం, మార్చి 30(ఆంధ్రజ్యోతి): క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని క్రీస్తు సంఘం డైరక్టర్ బీఎస్‌రెడ్డి జైపాల్ పేర్కొన్నారు. ఆదివారం ర్యాలీ గ్రామంలో పాస్టర్ ప్రవీణ్ మృతిపై చేపట్టాలని కోరారు. అనంతరం క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ జయరాజుతో పాటు వివిధ గ్రామాల్లోని సంఘాల పాస్టర్లు శాంతి ర్యాలిలో పాల్గొన్నారు.



ర్యాలిలో క్రైస్తవులపై దాడులు అరికట్టాలంటూ శాంతి ర్యాలి నిర్వహిస్తున్న దృశ్యం